RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 88 మంగళవారం 11 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ


## ఆ పార్టీ వ్యాలిడిటీ పీరియడ్ ముగిసిపోయింది

- కేసీఆర్ బాధతో కుమిలిపోతున్నారు
- ఆయనను చూస్తుంటే సానుభూతి కలుగుతోందన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదన్న సీఎం
- ఒకప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఎలా కనుమరుగైందో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగే మారుతుందని రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు




బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, దాని వ్యాలిడిటీ పీరియడ్ అయిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయ విమర్శల కోసం ఈ మాటలు చెప్పడం లేదని, ఒకప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఎలా కనుమరుగైందో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగే మారుతుందని జోస్యం చెప్పారు. కేసీఆర్‌తోనే ఆ పార్టీ ప్రస్థానం ముగిసిపోతుందని అన్నారు.కేసీఆర్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని, ఆ బాధతోనే ఆయన ఇంటి నుంచి బయటకు రావడం లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని ఆ పార్టీ అధినేతగా కేసీఆర్ ఇప్పటివరకు ప్రజలను కోరకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. "ఆరోగ్య సమస్యల వల్ల ఆయన ప్రచారానికి రాలేకపోవచ్చు. కానీ, కనీసం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఒక ప్రకటన కూడా ఇవ్వడం లేదు. దీన్నిబట్టి కేటీఆర్, హరీశ్‌రావుపై ఆయనకు ఎలాంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు. తన కళ్ల ముందే పార్టీ కూలిపోతుంటే కేసీఆర్ దుఃఖంతో - మిగతా 2 లో

## 'జయ జయహే తెలంగాణ' గీత రచయిత అందెశ్రీ ఇకలేరు




- హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ'కు రాష్ట్ర గీతంగా గుర్తింపు
- తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ
- పాఠశాల విద్య లేకుండానే కవిగా గొప్ప పేరు సాధించిన వైనం
- 'మాయమైపోతున్నడమ్మో' పాటతో విస్తృత ప్రజాదరణ
- అందెశ్రీకి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



**నేటి ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్**

**పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్**

**డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేస్తామన్న కర్ణన్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ - మిగతా 2 లో

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్

**మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల బాధ్యతల స్వీకరణ**

**కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయానికి రాక**

**ముస్లిం మత పెద్దల ప్రార్థనల అనంతరం ఛాంబర్‌లో బాధ్యతల స్వీకారం**

టీమిండియా మాజీ కెప్టెన్, తెలంగాణ మంత్రి అజారుద్దీన్ తన శాఖల బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో, ముస్లిం మత పెద్దల ప్రార్థనల మధ్య ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కేటాయించిన మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా అధికారికంగా విధుల్లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి - మిగతా 2 లో



## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్

- సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్
- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు



ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా - మిగతా 2 లో

## 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

### ఆస్ట్రేలియా సంచలన నిర్ణయం


**ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించిన ప్రధాని ఆంథోనీ అల్బనీస్**

**వచ్చే నెల 10 నుంచి కొత్త చట్టం అమల్లోకి**

**ఫేస్‌బుక్, ఇన్‌స్టా, టిక్‌టాక్ సహా ప్రధాన ప్లాట్‌ఫారమ్‌లకు వర్తింపు**

**పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసమే ఈ నిర్ణయమని ప్రభుత్వం వెల్లడి**

**సైబర్ బుల్లీయింగ్, హానికర కంటెంట్ నుంచి రక్షణే ప్రధాన లక్ష్యం**



పిల్లల ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 16 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై నిషేధం విధిస్తున్నట్లు ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ కొత్త నిబంధన ఈ ఏడాది డిసెంబర్ 10వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.ఈ మేరకు 'ఆన్‌లైన్ సేఫ్టీ అమెండ్‌మెంట్ (సోషల్ మీడియా మినిమమ్ ఏజ్) బిల్ 2024' పేరుతో ప్రభుత్వం ఒక - మిగతా 2 లో

## ఢిల్లీలో భారీ పేలుడు 8 మంది మృతి




- ఎర్రకోట మెట్రో రైలు స్టేషన్ సమీపంలో ఒక కారులో పేలుడు
- పలు వాహనాలకు అంటుకున్న మంటలు
- ఐదు కార్లు ధ్వంసం, ఇద్దరికి గాయాలు

## ఇది కల్తీ కాదు...

### హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి




ఏపీ మంత్రి నారా లోకేశ్

**తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు**

**ఇది కల్తీ కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని స్పష్టీకరణ**

**సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిజాలను వెలికితీసిందని వెల్లడి**

**చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక**

**పవిత్రమైన విషయాలతో ఆడుకున్న వారు భారీ మూల్యం చెల్లించాలన్న లోకేశ్**

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను - మిగతా 2 లో

## 70 అజెండా అంశాలతో

# మంత్రివర్గ సమావేశం

- ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రివర్గ సమావేశం
- పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం
- సీఎం అధ్యక్షతన సచివాలయంలో 70 అజెండా అంశాలతో మంత్రివర్గ సమావేశం,చర్చ
- ఐటీ శాఖకు సంబంధించి 10కి పైగా అంశాలకు ఆమోదం తెలపనున్న కేబినెట్
- మామండూరు అటవీప్రాంతం, ఎర్రచందనం డిపో సందర్శన వివరాలు పంచుకున్న పవన్
- పవన్ చొరవను ప్రత్యేకంగా ప్రస్తావించిన సీఎం చంద్రబాబు
- కేబినెట్ సమావేశంలో మంత్రులను అభినందించిన సీఎం చంద్రబాబు
- మొంథా తుఫాను సమయంలో మంత్రుల పనితీరుపై ప్రశంసలు
- క్షేత్రస్థాయిలో ఉండి సహాయక చర్యలను వేగవంతం చేశారన్న సీఎం



క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ 2025-30, ఆంధ్రప్రదేశ్ నైబర్ హుడ్ వర్క్ స్పేస్ పాలసీ 2025-30కి, డ్రోన్ సిటికి భూ కేటాయింపు విధానాలకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడులు భాగస్వామ్య సదస్సు విజయవంతానికి చర్చ చేపట్టింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులు, అభివృద్ధి పనులకు పాలనాపర అనుమతులు మంజూరు వంటి వాటిపై క్యాబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 70 అజెండా అంశాలతో సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశమైంది.ఐటీ శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖలకు సంబంధించి 10కి - మిగతా 2 లో

# సంపాదకీయం

## హక్కులకు 'సుప్రీం' ఛత్రం

'మన పోలీసులకు తగినంత సామర్థ్యం లేదు. సంస్థాగతంగా, శిక్షణపరంగా ఎన్నో లోపాలున్నాయి. పోలీసు వ్యవస్థపై తగిన పర్యవేక్షణ కూడా లేదు' ఇవి ఇటీవల ఏదో ఉదంతంలో ఎవరో చేసిన వ్యాఖ్యలు కాదు. సరిగ్గా నూట ఇరవై మూడేళ్ల క్రితం బ్రిటిష్ వలస పాలకుల హయాంలో ఫ్రేజర్ నేతృత్వంలోని రెండో పోలీస్ కమిషన్ నివేదికలోని మాటలు. దేశంలో తరచుగా జరిగే ఉదంతాలు వింటుంటే అప్పటికీ, ఇప్పటికీ పెద్దగా మారిందేమీ లేదని అర్థమవుతుంది.మిగిలినవాటి మాటెలా ఉన్నా పౌరుల్ని అరెస్టు చేయటం విషయంలో నిబంధనలు సక్రమంగా పాటించే సంస్కృతి పోలీసులకు అలవడ లేదు. అందుకే ఎవరినైనా అరెస్టు చేయదల్చుకున్నప్పుడు నిందితులకు అర్థమయ్యే భాషలో అందుకు గల కారణాలను వెంటనే తెలియజెప్పాలని, వారిని ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో... ఎందుకు చేస్తున్నారో... ఏయే సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయో లిఖిత పూర్వకంగా చెప్పాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఏజీ మసీహ్‌ల ధర్మాసనం గురువారం తేల్చిచెప్పింది.ఒకవేళ అందుకు వ్యవధి లేకపోతే కోర్టులో హాజరు పరచటానికి రెండు గంటల ముందైనా నెరవేర్చాలని నిర్దేశించింది. అలా చేయకపోతే ఆ అరెస్టూ, రిమాండ్ కూడా చట్టవిరుద్ధమే అవుతాయని స్పష్టం చేసింది.మన దేశంలో దాదాపు 40 శాతం అరెస్టులు స్వల్ప కారణాలపైనే జరుగుతాయి. వీరిలో అత్యధికులు అట్టడుగు వర్గాలవారు కనుక తమను ఎందుకు అరెస్టు చేశారో కూడా తెలియదు. పోలీసులు చెప్పరు.'కామన్ కాజ్' సంస్థ ఇటీవల విడుదల చేసిన 'స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా' నివేదిక అరెస్టుల విషయంలో కులం, మతం, రాజకీయ అనుబంధాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పింది. 17 రాష్ట్రాల్లో కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్‌ల వరకూ వేలాది మందితో మాట్లాడి ఈ నివేదిక రూపొందించారు. అరెస్టుల విషయంలో నిబంధనలన్నీ తు.చ. తప్పకుండా పాటిస్తామని కేవలం 41 శాతం మంది చెప్పారు. ఒక మతం లేదా కులానికి చెందినవారు సహజంగా నేరగాళ్లన్న భావన నిలువెల్లా పాతుకుపోయింది.ఇలాంటివారి విషయంలో ఇక నిబంధనలేం పాటిస్తారు? ఈ నేపథ్యంలో తాజా తీర్పు ఒక ఊరట. నిజానికి సుప్రీంకోర్టు ఇలా చెప్పటం మొదటి సారేమీ కాదు. గత ఫిబ్రవరిలో జస్టిస్ అభయ్ ఎస్. ఓకా, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం సైతం విహాన్ కుమార్ కేసులో పోలీసులకు రాజ్యాంగం నిబంధనలను గుర్తు చేయాల్సి వచ్చింది. నిరుడు పంకజ్ బన్సాల్, ప్రబీర్ పురకాయస్థల కేసుల్లోనూ సుప్రీంకోర్టు ధర్మాసనాలు ఈ సంగతే చెప్పాయి.అరెస్టులకు సంబంధించి రాజ్యాంగం 22వ అధికరణంలోని నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఏకపక్ష అరెస్టు లేదా నిర్బంధం నుంచి పౌరులకు రక్షణనిస్తున్నాయి. మేజిస్ట్రేట్ దగ్గర హాజరుపరచటానికి ముందే అరెస్టుకు దారితీసిన కారణాలేమిటో నిందితులకు తెలియాలనీ, న్యాయవాదిని నియమించుకుని సమర్థించుకునే అవకాశం ఉండాలనీ, బెయిల్ కోరవచ్చనీ ఆ అధికరణం చెబుతోంది. గతంలో సీఆర్‌పీసీ (ఇప్పుడు బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 57, అరెస్టయినవారిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలని నిర్దేశిస్తోంది. కానీ 22వ అధికరణానికి అనుగుణమైన చట్టాలు కొరవడటం పోలీసుల ఇష్టారాజ్యానికి దారితీస్తోంది. మన దేశంలో అరెస్టు చేయటానికి 'సహేతుకమైన అనుమానం' ఉంటే సరిపోతుంది. అమెరికాలో 'సంభావ్యమైన కారణం' చూపాలి. ఈ వ్యత్యాసం వల్లే అక్రమ అరెస్టులు రివాజవుతున్నాయి. ఫలితంగా 'చట్టం నిర్దేశించిన విధానంలో తప్ప పౌరుల జీవితాన్నీ, వారి వ్యక్తిగత స్వేచ్ఛనూ హరించ రాద'ని చెప్పే రాజ్యాంగంలోని 21వ అధికరణం కూడా ఉల్లంఘనకు గురవుతోంది.అక్రమ అరెస్టు ఆ వ్యక్తిపైన మాత్రమేకాక అతనితో సంబంధం ఉన్న వారందరిపైనా ప్రభావం చూపుతుందనీ, వారి మానసిక సమతౌల్యాన్నీ, సామాజిక సంక్షేమాన్నీ దెబ్బతీస్తుందనీ సుప్రీంకోర్టు చేసిన తాజా హెచ్చరిక పాలకులకు కనువిప్పు కావాలి. నేరాలు పెరిగాయనో, చట్టాలంటే భయం లేకుండా పోయిందనో పోలీసులు చట్ట బాహ్యతను ఆశ్రయించటం నీతిమాలినతనం. పాలకులు దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదు.

## ఇది కల్తీ కాదు...

## హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి




**మొదటిపేజీ తరువాయి** – పంచుకున్నారు.సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్



**మొదటిపేజీ తరువాయి** – ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు.ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## ఆస్ట్రేలియా సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి** – కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం 16 ఏళ్లలోపు మైనర్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), యూట్యూబ్, రెడ్డిట్, కిక్ వంటి ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అకౌంట్లు తెరవడం లేదా వాటిని వినియోగించడం చట్టవిరుద్ధం అవుతుంది.ఆన్‌లైన్‌లో పిల్లలు ఎదుర్కొంటున్న ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకే ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా సైబర్ బుల్లీయింగ్, హానికరమైన కంటెంట్ ప్రభావం, సోషల్ మీడియా అల్గారిథమ్‌ల వల్ల కలిగే వ్యసనం వంటి సమస్యల నుంచి పిల్లలను కాపాడటమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. ఈ నిర్ణయం ద్వారా పిల్లలకు సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# 70 అజెండా అంశాలతో మంత్రివర్గ సమావేశం





**మొదటిపేజీ తరువాయి** – పైగా అంశాలను క్యాబినెట్ ఆమోదించనుంది. విశాఖ, తిరుపతి, కుప్పం, కర్నూలు తదితర ప్రాంతాల్లో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 12వ పెట్టుబడులు ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆమోదం తెలిపిన దాదాపు రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులను ఆమోదించినట్లు సమాచారం. ఏపీఏడీసీఎల్ కు హడ్కో రుణాల చెల్లింపు విషయంలో ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చే అంశానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది.సత్ప్రవర్తన కలిగిన ముగ్గురు జీవిత ఖైదీలను విడుదల చేసే అంశంపై క్యాబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. విశాఖలో ఈ నెల 14, 15వ తేదీల్లో నిర్వహించే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఒప్పందాల్లో ప్రభుత్వం తరఫున సంతకాలు చేసే అధికారాలు బాధ్యత సద్దుబాటు అంశానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు సహా వివిధ సంస్థల ఏర్పాటు కోసం భూ కేటాయింపులకు సంబంధించి సీఆర్డీఏ ఆథారిటీ నిర్ణయాలను ఆమోదించింది. సీఆర్డీఏ సహా పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖల్లో వివిధ పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోనుంది. రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏపీపీఎఫ్‌సీఎల్ నుంచి రూ.1500 కోట్ల రుణం సీఆర్డీఏ పొందేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చినట్లు సమాచారం.వివిధ పరిశ్రమల ఏర్పాటులో భూ కేటాయింపునకు రాయితీలు కల్పించే అంశంపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో ఆదనవు కమిషనర్, సంయుక్త కమిషనర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ స్థాయిలో 19 కొత్త పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. వివిధ సంస్థలకు కేటాయించిన భూమి లీజు గడువును పెంచే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అసైన్డ్ భూముల చట్టానికి ప్రతిపాదించిన పలు సవరణలకు చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.మంత్రులను అభినందించిన సీఎం: క్యాబినెట్ సమావేశంలో మంత్రులను సీఎం చంద్రబాబు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో క్షేత్ర స్థాయిలో బాగా పనిచేశారని మంత్రులను సిఎం ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు తక్షణ సాయం అందేలా చేశారన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లనే తుఫాను సహాయక చర్యలు వేగంగా అందాయని తెలిపారు. ఆర్టీజీ సెంటర్ నుంచి నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ సహాయంతో ప్రాణ, ఆస్థి నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగామని అన్నారు. మంత్రులు, అధికారులు, యంత్రాంగం టీం స్పిరిట్?తో పనిచేస్తే ఇటువంటి మంచి ఫలితాలే వస్తాయని అభినందనలు తెలిపారు. అంతా ఎలా కష్టపడి పనిచేశారో స్వయంగా చూశానంటూ మంత్రులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

# ఆ పార్టీ వ్యాలిడిటీ పీరియడ్ ముగిసిపోయింది



**మొదటిపేజీ తరువాయి** – కుమిలిపోతున్నారని, ఆయన్ను ప్రత్యర్థిగా కాకుండా సానుభూతితో చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుని బీజేపీకి అవయవదానం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ సహకారం వల్లే బీజేపీ 8 సీట్లు గెలుచుకుందని, ఆ సీట్లే నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడానికి ఉపయోగపడ్డాయని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందని కేసీఆర్ కుమార్తె కవితే స్వయంగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.2004 నుంచి 2014 వరకు కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీయే రైతుల సంక్షేమానికి, హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేసిందని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు గోదావరి జలాలు రావడానికి నాటి సీఎల్పీ నేత పీజేఆర్ చేసిన పోరాటమే కారణమని గుర్తుచేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా హైదరాబాద్ మారడానికి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే పునాది వేశాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో సంక్షేమం, అభివృద్ధిని కాంగ్రెస్ సమన్వయం చేసిందని పేర్కొన్నారు. ఈ చరిత్ర కేసీఆర్ చెరిపేస్తే చెరిగిపోయేది కాదన్నారు. ఆనాటి పదేళ్ల కాంగ్రెస్ పాలనను, కేసీఆర్ పదేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## 'జయ జయహే తెలంగాణ' గీత రచయిత అందెశ్రీ ఇకలేరు



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రూపశిల్పి, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. గత రాత్రి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అందెశ్రీ కలం నుంచి జాలువారిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. తన పాటలు, రచనలతో ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఆయన గీతాలు ప్రజల్లో స్ఫూర్తిని రగిలించాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



**మొదటిపేజీ తరువాయి** – సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఎన్నికల సిబ్బంది సాయంత్రం లోగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈసారి డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ ఉంటుందని కర్ణన్ తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్‌ను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో ఈ నెల 14న తేలనుంది.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్



**మొదటిపేజీ తరువాయి** – కృతజ్ఞతలు తెలిపారు. సీఎం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్‌కు పలువురు అధికారులు, నేతలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. అనంతరం నవంబర్ 4వ తేదీన అజారుద్దీన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ సంక్షేమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను అప్పగించారు. తాజాగా ఆయన ఈ శాఖల బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు



**మొదటిపేజీ తరువాయి** – దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో రైలు స్టేషన్ సమీపంలో ఒక కారులో ఈ పేలుడు చోటుచే సుకుంది. ఈ ఘటనలో పలు వాహనాలకు మంటలు అంటుకు న్నాయి. ఈ ప్రమాదంలో ఐదు కార్లు ధ్వంసం కాగా, ఇద్దరికి గాయాల య్యాయి. ఒక కారులో పేలుడు సంభవించగా, పక్కనే ఉన్న మరో నాలుగు కార్లు పూర్తిగా దెబ్బతి న్నాయి. పేలుడులో గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.గేట్ నెంబర్-1 సమీపంలో పార్కింగ్ చేసిన కారులో సాయంత్రం 6.45 నిమిషాలకు పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది.ఏడు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఇది ఉగ్రవాద చర్యనా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# జగన్ ఓ ఎమ్మెల్యే మాత్రమే

### నన్ను 'అధ్యక్షా' అనలేకే సభకు రావట్లేదు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### బయట కాదు, అసెంబ్లీలో మాట్లాడాలని జగన్‌కు అయ్యన్న సవాల్

### వైసీపీది రాక్షస పాలన అంటూ ఘాటు విమర్శ

### రాష్ట్ర ఖజానాను దోచుకున్నారని ఆరోపణ

### జీతాలు తీసుకుంటూ వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రావట్లేదని ఆగ్రహం



వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని, అసెంబ్లీలో స్పీకర్‌గా ఉన్న తనను 'అధ్యక్షా' అని సంబోధించడం ఇష్టం లేకపోవడం వల్లే సభకు హాజరు కావడం లేదని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. బయట మీడియాతో మాట్లాడటం కాదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని జగన్‌కు సవాల్ విసిరారు.సోమవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన యాగంలో పాల్గొన్న అనంతరం అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడారు. "సాధారణ ఎమ్మెల్యేకు సభలో ఎంత సమయం ఇస్తామో, జగన్‌కు కూడా అంతే ఇస్తాం. ఆయన వచ్చి మాట్లాడాలి. కానీ స్పీకర్ స్థానంలో ఉన్న నా ముందు నిలబడి మాట్లాడే ఇష్టం లేకే ఆయన సభకు రావట్లేదు" అని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్‌తో పాటు మిగిలిన 10 మంది వైసీపీ ఎమ్మెల్యేలు కూడా జీతాలు తీసుకుంటున్నప్పటికీ సభకు హాజరుకాకపోవడం దారుణమని విమర్శించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనపై అయ్యన్నపాత్రుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పూర్వకాలంలో రాక్షసుల నుంచి రాజ్యాన్ని కాపాడుకోవడానికి యాగాలు చేసేవారని, అలాంటి రాక్షస పాలనను గత ఐదేళ్లలో ఏపీ ప్రజలు చూశారని అన్నారు. జగన్‌కు అధికారం తెలుసు కానీ, పరిపాలన చేతకాలేదని విమర్శించారు. ఆయన మూర?పు పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఖజానాను కొల్లగొట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రజలు ఆ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అయ్యన్నపాత్రుడు తెలిపారు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే వైసీపీ నేతలు పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 11-11 - 2025

## బాల్య వివాహాల చట్టం పై అవగాహనా కార్యక్రమం



**మహుబుబాబాద్ జిల్లా చిన్నగుడురు మండలం తెలంగాణ సేన నవంబర్ 10 :** మహబూబాబాద్ జిల్లా, చిన్నగూడూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం"జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో "బేటీ బచావో" "బేటి పడావో" బాల్య వివాహాల చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ మహేశ్వరి గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడము వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు . పిల్లల అక్రమ రవాణా గురించి తెలియ చేయడం అయినది మరియు హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి చెప్పడము అయినది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లలిత గారు, సీనియర్ జర్నలిస్ట్,జంపాల,చక్రధర్,చిన్నగూడూరు పోలీస్ అధికారులు, శ్రీనివాస్ ,సందీప్,శ్రీకాంత్,నాగమల్లు,చైల్డ్ లైన్ అనిల్ ,( షేర్ ఎన్జీవో) కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, (జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ ఫౌండేషన్) నుండి,చిత్తారి,సోమన్న, అరుణ సంధ్యారాణి మహిళా సాధికారత సిబ్బంది మరియు ఇతర ఉపాధ్యాయునులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు..

### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాయికి సన్మానం

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



**వేములవాడ, నవంబర్ 10 (తెలంగాణ సేన) :** వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరపున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**వేములవాడ, నవంబర్ 10, (తెలంగాణ సేన):** వేములవాడ అర్బన్ మండలం శాత్రాజుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 పూర్వ విద్యార్థులు సోమవారం సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఒకరిపై ఒకరు ఆత్మీయత చాటుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను శాలువాతో సత్కరించి, గౌరవం చాటుకున్నారు. ఆటపాటలతో సరదాగా కాలక్షేపం చేశారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు


### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజావాణికి 86 దరఖాస్తులు



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10 (తెలంగాణ సేన) :** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీపృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు.

## అందేశ్రీ మరణం తెలంగాణ సాహితీలోకానికి తీరని లోటు-ప్రణవ్..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 10:** ప్రముఖ కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.అందెశ్రీ అకాల మరణానికి చింతిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక సంతాప ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ఉద్యమ కాలంలో తన సాహిత్యంతో తెలంగాణ ప్రజలను ఉద్యమం వైపు కదిలించి,స్వరాష్ట్ర ఉద్యమ సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిదని అన్నారు.సాహితీరంగం ఉన్నంత కాలం ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయన చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు,విజయవంతం



**తెలంగాణ సేన :** జగదేవపూర్ మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు పి టీ వెంకటాపూర్ శివాలయం వద్ద వైభవంగా నిర్వహించారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆట పాటలతో సంతోషంగా నిర్వహించిన కార్తీక వన బోజనాలు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుబ్బ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం జగదేవపూర్ పట్టణ అధ్యక్షుడు చిగుళ్లపల్లి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కార్తీక వన భోజనాల కార్యక్రమానికి ఆర్థికంగా వస్తు, ధన రూపేనా సహాయ సహకారాలు అందించిన అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ అందరం కలిసి ఉంటే ఇలాంటి ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు ముందు ముందు నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాలని జగజ్జనని వాసవి మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# డోర్నకల్ ఫైర్ స్టేషన్ అధికారిని సస్పెండ్ చేయాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి



**మహబూబాబాద్, తెలంగాణ సేన** న్యూస్: తక్షణమే విచారణ జరిపించి సస్పెండ్ చేయాలని, గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్ ను ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. డోర్నకల్ ఫైర్ స్టేషన్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ నాయక్ మాట్లాడుతూ.... డోర్నకల్ మండలంలో ఫైర్ స్టేషన్ అధికారి మరిపెడ మండల ఫైర్ స్టేషన్ ఇన్చార్జి అధికారిగా నియమించడం జరిగింది. డోర్నకల్ మండలంలోని ఖమ్మం నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ సమయపాలన పాటించకుండా విధులకు డుమ్మా కొడుతూ విలాసాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న ఆ అధికారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాం. డోర్నకల్ ఒక్క మండలానికి సరిగా పనిచేయని ఈ అధికారికి మరిపెడ ఫైర్ స్టేషన్ అధికారిగా నియమించడంతో పూర్తిస్థాయిలో విఫలమయ్యారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ఫైర్ అనుమతులను ఇచ్చేస్తున్నారు. ఫైర్ అనుమతి ఇచ్చేముందు నిబంధనలకు లోబడి ఉందా లేదా అని చూడకుండా... కనీసం అనుమతి ఇచ్చే ప్రదేశంలో పర్యవేక్షణ చేయకుండా ఆఫీసులోనే ఉండి సంతకం పెట్టి ఇష్టానుసారంగా ఫైర్ అనుమతులు కళ్ళు మూసుకొని సంతకం పెట్టి ఇస్తున్నారు. వీధుల్లో ఉన్నప్పుడు ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ వాహనాలను ఉపయోగించాల్సి ఉన్న, తన యొక్క వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వాహనాన్ని వాడుకుంటున్నారు. స్టేషన్ దాటి ప్రభుత్వ వాహనం బయటికి వెళ్లకూడదు. ఏకంగా ప్రతిరోజు తన ఇంటికి వాహనాన్ని తీసుకెళ్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. తక్షణమే డోర్నకల్, మరిపెడ ఫైర్ స్టేషన్ అధికారిక పనిచేస్తున్న అధికారిపై వేరే శాఖ జిల్లా అధికారి చే పూర్తిస్థాయి విచారణ జరిపించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

### సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### రాగట్లపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రం, ప్రాథమిక పాఠశాల, సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన




**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10 (తెలంగాణ సేన) :** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

**మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?**

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహన కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సందర్భనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.





# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు

### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### పంట కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్






**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10 (తెలంగాణ సేన) :** ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనాతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ లో వరి ధాన్యం, పత్తి, సోయా, మొక్కజొన్న తదితర పంటల కొనుగోళ్లపై నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుండి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రారంభించని కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. రైతులు పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.

**ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలి.........**

జిల్లాలోని ఆయా కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన పంట ఉత్పత్తుల వివరాలు ఆన్‌లైన్ చేయాలని, బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

**సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి,**

జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీటీఓ లక్ష్మణ్, మెప్మా ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదు?...

### పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్



**వేములవాడ, నవంబర్ 10 (తెలంగాణ సేన) :** రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ విమర్శించారు. సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.భక్తులు ముందుగానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా, టికెట్లు సరిపోవడం లేదని, జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజన్న భక్తుల మనోభావాలను లెక్కచేయకపోవడమని మండిపడ్డారు.ఇటీవల పత్రికల్లో న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని,భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు.ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.అభివృద్ధికి మేము అడ్డంకి కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదు. దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్,వివేక్ రెడ్డి, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్ అన్నం నరసయ్య, డాక్టర్ వెంకన్న,సగ్గు రాహుల్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, బిల్లా కృష్ణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం,

### ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**తెలంగాణ సేన :** యాదగిరి గుట్ట సురేంద్రపూరి వై ఎల్ ఎన్ ఎస్ వాసవి సత్రంలో సోమవారం యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో గోమాతకు పూజ, తులసీ దామోదర కల్యాణం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, కార్తీకదీపం అంగరంగ వైభవంగా నిర్వహించారు, దాదాపు 116 మంది దంపతుల చేత ఆర్యవైశుల ఆధ్వర్యంలో వేదమూర్తుల సమక్షంలో అష్టలక్ష్మి ఆలయం లో ప్రత్యేక దర్శనం,ప్రత్యేక పూజలు, భక్తులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కైలాసపురం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, యాదగిరిగుట్ట తాజా మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు, ఆర్యవైశ్య నాయకులు తడక వెంకటేష్, మోహన్ రంగ సత్యనారాయణ, లెంకలపల్లి శ్రీనివాస్, రాము, ఎలుకంటి మోహన్,నువ్వుల రమేష్,మహిళలు, చిన్నారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డబోయిన కుమారస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు



**తెలంగాణ సేన** : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రెడ్డబోయిన చందు ముదిరాజ్ తండ్రి రెడ్డబోయిన కుమారస్వామి ముదిరాజ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ కుమారస్వామి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, బీసీ సంక్షేమ నాయకులు, బిసి జెఏసి మండల చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ బీసీ సంఘం నాయకులు బొమ్మగాని రవీందర్ గౌడ్, తక్కల్లపెల్లి అజేష్, బోళ్ల వంశీ ముదిరాజ్ పూలు వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## ఘనంగా కార్తిక వనభోజనాలు





**తెలంగాణ సేన** : గుర్రంగూడ ఆదిత్యనగర్ శివాలయం నందు శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీ మత్ అభినవొద్దండ శ్రీ విద్యా శంకర భారతీ మహా స్వామి వారి మంగళాశాసనములతో లక్ష బిల్వార్చన మరియు కార్తీక వన భోజనాలు ఎంతో ఘనంగా జరిగాయి. లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఆ మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంగణమంతా ఓం నమశ్శివాయ అంటూ ఓంకార నాదంతో మారుమోగిపోయాయి. ఈ సందర్భంగా పుష్పగిరి మహా సంస్థాన దేవాలయాల ధర్మాధికారి %మీా=% గుప్త మాట్లాడుతూ... కార్తీక మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం కన్నుల పండగ గా లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్తీకమాసం అంటే ఆ మహా శివుడికి ఎంతో ప్రీతికర మాసమని.. సృష్టి స్థితి లయ కారకుడు అష్ట ఐశ్వర్య ప్రదాత అయిన పరమ శివున్ని భక్తి శ్రద్ధలతో పూజిస్తే %శొ%.మనం కోరిన కోరికలు అన్ని నెరవేరుతాయని తెలిపారు. భక్తులు, దాతల సహాయ సహకారాలతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని ఘనంగా సన్మానించామని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిత్య రుద్రాభిషేక సభ్యులు, దేవాలయ అర్చకులు సిబ్బంది సేవకులు తదితదిరులందరూ పాల్గొని కార్యక్రమును విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ...



**చందుర్తి, నవంబర్ 10 (తెలంగాణ సేన)** : ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హెూమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను జోగాపూర్, బండపెల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణి చేయడం జరిగింది పదవ తరగతి చదువుతున్న కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , చందుర్తి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,మార్తా సత్తయ్య పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు బోరుగాయ తిరుపతి అయోధ్య పర్శరాములు, మనోహర్ రెడ్డి, లక్ష్మణ్ మోతుకూపల్లె రాజశేఖర్, నాయకులు పత్తిపాక శ్రీనివాస్,రాజు బందెల వెంకటేష్,చిర్రం తిరుపతి కుసుంబ లింగారావు మేకల జలంధర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా గోపా నాయకులు తాళ్లపెల్లి సంధ్య -ప్రకాష్ గౌడ్ దంపతులకు చెందిన కుమారుడు శ్రీ పూజ -సాయి భరత్ గౌడ్ ల వివాహ రిసెప్షన్ ఆదివారం జరిగింది. ఈ రిసెప్షన్ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ కె.నాగయ్య గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్,కోల రాజేష్ గౌడ్, తాబెటి వెంకట్ గౌడ్, గట్టు జీవన్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, జక్కుల మధు గౌడ్,పెరుమాండ్ల శ్రీ రామ్ గౌడ్,పోశాల పద్మ -స్వామి గౌడ్,డా.బొమ్మెర కుమారస్వామి గౌడ్,వళ్ళాల జగన్ గౌడ్, దొమ్మటి శ్రీ కాంత్ గౌడ్, రామగోని రంజిత్ గౌడ్, అనంతుల శ్రీధర్ గౌడ్, చిర్ర ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 10** : జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకొండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. సెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తార్పాలిన్లు,మంచినీరు, దారం,గన్ని సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు.ఈ సీజన్ లో సన్నవడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు క్వింటాల్కు 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు. అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్, మరియు అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదు?..

### పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్



**వేములవాడ, నవంబర్ 10 (తెలంగాణ సేన)** : రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ విమర్శించారు. సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.భక్తులు ముందుగానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా, టికెట్లు సరిపోవడం లేదని, జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజన్న భక్తుల మనోభావాలను లెక్కచేయకపోవడమని మండిపడ్డారు.ఇటీవల పత్రికల్లో న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని,భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు.ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.అభివృద్ధికి మేము అడ్డంకి కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదు. దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్,వివేక్ రెడ్డి, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్ అన్నం నరసయ్య, డాక్టర్ వెంకన్న,సగ్గు రాహుల్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, బిల్లా కృష్ణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

### జుబేర్ పాషా



**తెలంగాణ సేన :** మైనారిటీలు అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ లేనిదే ముస్లిం లు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డురంగా ఉందని రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ముస్లింలకు క్షమాపణ చెప్పాలని బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేరు పాషా మరియు పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా డిమాండ్ చేశారు, సోమవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేర్ పాషా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మైనారిటీల పాత్ర కీలకమైందని కొనియాడారు. గత బీఆరెస్ హయాంలో హెూమ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రిగా చేసి మైనారిటీలను గౌరవించ్చి ఒదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒరిగిందేమి లేదని, గొప్పలు తప్ప ఎలాంటి పథకాలను మైనారిటీల కోసం అందించలేదన్నారు ఎంతో మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఎలాంటి అనుభవం లేని అజారుదిన్ ను మంత్రిగా చేసిందని, కేవలం జూబ్లీహిల్స్ బై ఫోల్ లో మైనారిటీల మెప్పు కోసం ఆ పార్టీ యత్నిస్తుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బై పోల్లో బీ ఆరెస్,మాగంటి సునీత గెలుపు ఖాయం అని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాజా విరాసద్ అలీ, సయ్యద్ యూసఫ్ ఉద్దీన్, మాజీ కోఆప్షన్లు ఇక్బాల్, పర్వేజ్ ఉమర్, గులాం, మాజీ ఎంపిటిసి రియాజ్,అహ్మద్, వాజిద్, జమీల్, అల్తాఫ్, బాబా, షేర్ అలీ, పాషా, నవాజ్, జహంగీర్ , అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లు బిడ్డకు మాస్టర్ ఆఫ్ లా..

### గోల్డ్ మెడల్ అందుకున్న కలకోల అనిల్....

### న్యూఢిల్లీ వేదికగా అనిల్ కి గోల్డ్ మెడల్ సత్కారం..







**నాగారం నవంబర్ 10,(తెలంగాణ సేన )**:ఇంటర్నేషనల్ లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ న్యూ ఢిల్లీలో గల ఈ యూనివర్సిటీలో ఎల్ ఎల్ ఎం చేసినందుకుగాను న్యూఢిల్లీ లో కలకోల అనిల్ కు బంగారు పథకం తో పాటు సత్కారం లభించింది. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులైన కలకోల అశోక్ బాబు, తల్లి కలకోల రేణుక వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి.. ఈ సందర్భంగా తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గ్రామస్తులంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నప్పటినుండి కష్టపడి న్యాయవాద వృత్తిలో పేదవారికి ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉ ద్విఘ్న భరితంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ ఏడవ తేదీ నవంబర్ 2025న న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు శ్రేయోభిలాషులు బంధువులు కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు ఆయనకు సత్కారం చేయనున్నాయి.. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగిపోయారు. ఇది జీవితంలో మరిచిపోలేనిది అంటూ ఉద్విగ్న భరితంగా మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా శ్రీ సిపి రాధాకృష్ణన్ మరియు గౌరవనీయులు హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుడుతో హైదరాబాద్‌లో హైఅలెర్ట్..

### అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్న సీపీ సజ్జనార్



**తెలంగాణ సేన** : దేశ రాజధాని ఢిల్లీ నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఎనిమిది మంది మృతి చెందగా.. 24 మంది గాయపడ్డారు. దేశ రాజధానిలో పేలుడుతో కేంద్ర హెూంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా పలు నగరాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. ముంబయి, హైదరాబాద్, యూపీ లక్నో సహా పలు నగరాల్లో హై అలెర్ట్ ప్రకటించిన విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందలు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, నాకాబందీ చేపట్టాలని సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో సైతం పోలీసులు అప్రమత్తమయ్యారు. పలుచోట్ల పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే, పాతబస్తీలో పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీ, నాకాబందీ ఏర్పాటు చేసినట్లు సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా.. మరేవైనా వస్తువులు కనిపించినా సమాచారం ఇవ్వాలని సజ్జనార్ కోరారు. డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వేస్టేషన్లలోనూ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ముంబయిలో తనిఖీలు..**

ఢిల్లీ పేలుడు తర్వాత ముంబయి నగరం అంతటా భద్రతను పెంచారు. పెట్రోలింగ్, నాకాబందీ ఏర్పాటు చేశారు. పేలుడు సమాచారం అందుకున్న వెంటనే ముంబయిలోని అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేసి.. జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ఆధ్యాత్మిక ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, సున్నిత ప్రదేశాల్లో గస్తీని పెంచాలని ఆదేశించారు. కీలకమైన జంక్షన్లలో నాకాబందీ నిర్వహించనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఏదైనా ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని.. గ్రౌండ్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు.

# నిరుపేద ఖైదీలకు సాయం కోసం పథకం

**ఏపీలో లబ్ధి పొందిన వారు సున్నా**

**బెయిల్ మంజూరైనా పూచీకత్తులు లేక విడుదల కాని ఖైదీలకు ఆర్థిక సాయం అందించే పథకం**


**మూడేళ్లలో ఏపీ నుంచి ఒక్కరూ లేరు, తెలంగాణ నుంచి ఐదుగురు మాత్రమే**



జైళ్లలో శిక్ష పూర్తయినా, న్యాయస్థానం నుంచి బెయిల్ లభించినప్పటికీ ఆర్థిక పూచీకత్తులు సమర్పించలేక ఇంకా జైల్లోనే రోజులు గడిపే నిరుపేద ఖైదీల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం లక్ష్యం డబ్బు లేక విడుదల కాకుండా జైల్లోనే ఉండే ఖైదీలకు నేరుగా ఆర్థిక సహాయం అందించడం.అయితే గత మూడు సంవత్సరాలుగా ఈ పథకం అమల్లో ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ఖైదీకి కూడా దీని ప్రయోజనం దక్కలేదు. తెలంగాణలో ఐదుగురు మాత్రమే ఈ పథకం సాయంతో విడుదల అయ్యారు. దేశవ్యాప్తంగా కూడా చాలా తక్కువ మంది మాత్రమే దీన్ని వినియోగిస్తున్నారు. కేంద్రం ఇప్పటికే ఈ పథకానికి ప్రత్యేక సెంట్రల్ నోడల్ ఏజెన్సీ ఖాతాలో నిధులు సిద్ధంగా ఉంచింది. జైళ్లలో ఖైదీల సంఖ్య సామర్థ్యాన్ని మించే స్థాయికి చేరకుండా ఉండటంతో పాటు నిరుపేద ఖైదీలకు సాయం చేయడం ఈ పథకం వెనుక ప్రధాన లక్ష్యం.కానీ ఇది అమల్లో ప్రభావవంతంగా కనిపించకపోవడానికి అవగాహన లోపమే కారణం అని తెలుస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఇటీవల అన్ని రాష్ట్రాలకు ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవాలంటూ లేఖ పంపింది. ఈ పథకం వినియోగం ఏ మాత్రం ప్రోత్సాహకరంగా లేదని, నిధులు పుష్కలంగా ఉన్నందువలన సద్వినియోగం చేసుకోవాలంటూ లేఖలో పేర్కొంది.పథకం అమలు విధానం: బెయిల్ మంజూరైప్పటికీ డబ్బులు లేకపోవడంతో జరిమానా చెల్లించలేక జైళ్లలో ఉన్న ఖైదీల వివరాలను జైలు అధికారులు వారం రోజుల్లో జిల్లా న్యాయసేవాధికార సంస్థకు పంపాలి. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సామాజిక కార్యకర్తలు, ఎన్జీవోలు, ప్రొబేషన్ అధికారి, రెవెన్యూ విభాగం మద్దతుతో ఖైదీల పరిస్థితిపై విచారణ జరిపి నివేదిక తయారు చేస్తారు. ఈ నివేదిక కలెక్టర్ ఆధ్వర్యంలోని సాధికార కమిటీ సమావేశంలో ఉంచుతారు. కమిటీలో కలెక్టర్, ఎస్పీ, జైలు సూపరింటెండెంట్, న్యాయాధికారి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.కమిటీ పరిశీలించిన అనంతరం, అర్హత ఉన్నట్లయితే బెయిల్ పూచీకత్తు కోసం ఖైదీకి గరిష్ఠంగా రూ.40,000 వరకు సాయం అందుతుంది. జరిమానా చెల్లించాల్సిన ఖైదీలకు రూ. 25,000 వరకు సాయం చేస్తారు. అంతకంటే ఎక్కువ మొత్తం అవసరమైతే, హోం, న్యాయ శాఖ కార్యదర్శుల నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయం తీసుకుంటుంది.అవినీతి నిరోధక చట్టం, మనీ లాండరింగ్, మాదకద్రవ్యాల నిరోధక చట్టం, యూఏపీఏ కింద కేసుల్లో ఉన్న ఖైదీలకు ఈ పథకం వర్తించదు. జిల్లా స్థాయిలో సాధికార కమిటీ ఆమోదం తెలిపిన తర్వాత కలెక్టర్ నేరుగా సెంట్రల్ నోడల్ ఖాతా నుంచి నిధులు విత్‌డ్రా చేసి సంబంధిత న్యాయస్థానంలో పూచీకత్తుగా సమర్పించవచ్చు.అమలు పరిస్థితి: అయితే ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నాయి. 2023-24, 2024-2025, 2025-26 (జులై వరకూ) ఆర్థిక సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కరు కూడా ఈ పథకాన్ని వినియోగించుకోలేదు. తెలంగాణలో 2024-25లో కేవలం ఐదుగురు ఖైదీలకు మాత్రమే లబ్ధి కలిగింది. దేశవ్యాప్తంగా చూస్తే 2023-24లో 17 మంది, 2024-25లో 93 మంది, 2025-26లో (జులై వరకూ) 34 మంది ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందారు. ప్రస్తుతం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నాయి. మిగతా రాష్ట్రాల్లో మాత్రం సరిగ్గా వినియోగించుకోలేకపోతున్నారు.

# రాజేంద్ర నగర్ లో విషాదం

**టిప్పర్ కిందపడి బాలుడి మృతి**



హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో విషాదం చోటుచేసుకుంది. రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళుతున్న ఓ బాలుడిని టిప్పర్ ఢీ కొట్టింది. దీంతో బాలుడు అక్కడికక్కడే మరణించాడు. ఈ దారుణం అక్కడికి సమీపంలోని ఓ సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.సీసీటీవీ ఫుటేజీలో బాలుడు, మరికొంతమంది నడుచుకుంటూ వెళుతుండగా వెనక నుంచి ఓ టిప్పర్ వస్తోంది. బాలుడి ముందు నుంచి టిప్పర్ ఎడమ వైపు వీధిలోకి తిరిగింది. అయితే, టిప్పర్ ను గమనించని బాలుడు పక్కనున్న వారితో మాట్లాడుతూ నడుస్తున్నాడు. మలుపు తిరిగే క్రమంలో టిప్పర్ వెనక భాగం బాలుడిని ఢీ కొట్టింది. దీంతో బాలుడు టిప్పర్ వెనక టైరు కిందపడ్డాడు.డ్రైవర్ వెంటనే టిప్పర్ ను ఆపేసినా అప్పటికే టైరు పైకెక్కడంతో బాలుడు అక్కడికక్కడే చనిపోయాడు. రాజేంద్రనగర్ మైలార్ దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘోరం చోటుచేసుకుంది. మరణించిన బాలుడిని రియాన్ ఉద్దీన్ గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, డ్రైవర్ పై కేసు నమోదు చేశామని పోలీసులు వివరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులు పారా హుషార్?!

**ఇకపై తాగి బండి నడిపితే జాబ్ గోవిందా!**

**మోటారు వాహన సవరణ చట్టం అమలు**

**భారీ జరిమానా విధిస్తామని పోలీసుల హెచ్చరిక**

**ప్రభుత్వ ఉద్యోగులు మద్యం సేవించి వాహనం నడిపితే సస్పెన్షన్ వేటు పడే అవకాశం**




ఇకపై కిక్కులో జాలీగా రోడ్లపై వాహనాలతో దూసుకెళ్తామంటే కుదరదు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడే వారికి దిమ్మతిరిగేలా భారీ జరిమానా, జైలు శిక్ష విధించనున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. మత్తులో జోగే వాహనదారులూ పారాహుషార్! నేటి సమాజంలో సరదాలకు, చిన్న చిన్న పార్టీలకు ఇలా సందర్భం ఏదైనా మందు తప్పని సరిగా మారింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ కమిషనరేట్‌లో డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఏటేటా పెరుగుతున్నాయి.జైలు శిక్ష విధిస్తున్నా ఇంకా కొందరిలో మార్పు రావడం లేదు. పోలీసులు నగరం నలువైపులా తనిఖీలు చేపడుతున్నారు. పట్టుబడుతున్న వారిని కోర్టులో హాజరు పరుస్తున్నారు. జైలుకు వెళ్లొచ్చినా మళ్లీ అదే తంతు. ఎంవీ సవరణ చట్టం ప్రకారం కమిషనరేట్‌లో సోమవారం నుంచి భారీ జరిమానా విధిస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**ఏమిటి తేడా :**

గతంలోని నిబంధనలు : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే 'మోటారు వాహన చట్టం-1988', సెక్షన్ 185 ప్రకారం రూ.1,000 నుంచి రూ.3,000 వరకు జరిమానా, ఒక రోజు నుంచి 6 నెలల వరకు జైలు శిక్ష విధించేవారు. తొలిసారి తప్పు చేసినవారికి ఒకరోజు సామాజిక సేవ, చైతన్య కార్యక్రమాలు చేపట్టే శిక్ష విధిస్తున్నారు.

**కొత్త నిబంధనలు :**

'మోటారు వాహన సవరణ చట్టం 2019' ప్రకారం మద్యం సేవించి వాహనం నడిపిన వారు రూ.10,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. కేసు తీవ్రత అధికంగా ఉంటే 6 నెలల వరకు జైలు శిక్షను న్యాయమూర్తి విధిస్తారు. 3 సంవత్సరాల్లో రెండోసారి పట్టుబడితే రూ.15 వేల జరిమానా, 6 నెలల వరకు జైలు శిక్ష పడుతుంది.

ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగి అయితే : కొత్త చట్టం నిబంధనల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు మరింత జాగ్రత్తలు పాటించాలి. ఎవరైనా ఉద్యోగి మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో మూడు రోజులు, అంతకంటే ఎక్కువ జైలు శిక్ష అనుభవించాల్సి వస్తే శాఖాపరమైన సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉంది.

**నేటి నుంచి పకడ్బందీగా అమలు :**


'కొంచెమే తాగాను. పోలీసులు తనిఖీలు చేపట్టినా తప్పించుకుని వెళ్తాను' అనుకోవడం మానుకోవాలని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అన్నారు. మద్యం తాగి ఎవరైనా ప్రమాదాలకు కారణమైతే ఎదుటి వారూ తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. బాధిత కుటుంబాలపై ఎంతో ప్రభావం పడుతుందని చెప్పారు. సవరణ చట్టం నిబంధనలను కమిషనరేట్ పరిధిలో నేటి నుంచి పకడ్బందీగా అమలు చేయనున్నామని వెల్లడించారు. పట్టుబడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.

# పాకిస్థాన్ ను ఉద్దేశించి ఆర్ఎస్ఎస్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

**దాయాది దేశానికి అర్థమయ్యే భాషలోనే జవాబివ్వాలన్న మోహన్ భగవత్**

**మనం శాంతి కోరుకుంటుంటే పాక్ మాత్రం అశాంతిని రగులుస్తోందని ఆరోపణ**

**ప్రతిసారీ ఓడించడం ద్వారానే పాక్ కు బుద్ధి చెప్పాలన్న ఆర్ఎస్ఎస్ చీఫ్**



భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుందని, పొరుగు దేశాలతో సఖ్యతతో మెలగాలని కోరుకుంటుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. అయితే, పొరుగు దేశమైన పాకిస్థాన్ మాత్రం మనతో శాంతియుతంగా ఉండాలని అనుకోవడం లేదని ఆయన ఆరోపించారు. భారత దేశానికి హాని కలిగించడం ద్వారానే పాక్ సంతృప్తి చెందుతుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో మనం ఎల్లప్పుడూ శాంతి కోరుకోవడం మంచిది కాదని, పాక్ కు అర్థమయ్యే భాషలోనే జవాబివ్వడం మంచిదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కు నష్టం కలిగేలా ప్రతిసారీ ఓడిస్తూనే ఉండాలని చెప్పారు.అప్పుడు పాక్ శాశ్వతంగా పశ్చాత్తాపం చెందక తప్పదని అన్నారు. శాంతిని కోరుకోని వారికి అశాంతిని రుచి చూపించడం ద్వారానే బుద్ధి చెప్పాలని అన్నారు. 1971లో భారత సైన్యం ధాటికి పాకిస్థాన్ 90వేల మంది సైనికులను కోల్పోయిందని, అయినా సరే ఆ దేశ పాలకులకు బుద్ధి రాలేదని విమర్శించారు. భారత్ ను తాము చేయగలిగింది ఏమీలేదని పాక్ కు అర్థమయ్యే వరకూ ప్రతి దాడి చేయాలన్నారు. సరిహద్దుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పాక్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజాయతీగల స్నేహితుడిగా భారత్ కు సహకరిస్తేనే మీకు మేలు కలుగుతుందని పాకిస్థాన్ కు భగవత్ హితవు పలికారు.

# విమానంలో బాలికపై లైంగిక దాడి

**భారతీయుడికి 21 నెలల జైలు శిక్ష**

**ముంబై-లండన్ విమానంలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి**

**నిందితుడు జావేద్ ఇనామ్‌దార్‌కు 21 నెలల జైలు శిక్ష విధించిన యూకే కోర్టు**

**భార్య అనుకుని పొరపడ్డానన్న వాదనను తీవ్రంగా ఖండించిన న్యాయమూర్తి**

**బాధితురాలు తీవ్ర భయాందోళనలకు గురైందని తెలిపిన విమాన సిబ్బంది**

**కోర్టు విచారణలో కన్నీళ్లు పెట్టుకున్న నిందితుడు**

**ఇలాంటి వారి నుంచి చిన్నారులను కాపాడాల్సిన బాధ్యత ఉందని జడ్జి వ్యాఖ్య**

విమానంలో ప్రయాణిస్తున్న 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఓ భారతీయుడికి యూకే కోర్టు 21 నెలల జైలు శిక్ష విధించింది. ముంబైకి చెందిన షిప్పింగ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ జావేద్ ఇనామ్‌దార్ (34) ఈ దారుణానికి ఒడిగట్టాడు. 2024 డిసెంబర్ 14న ముంబై నుంచి లండన్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది.'ది సన్' పత్రిక కథనం ప్రకారం నిందితుడు జావేద్‌కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. విమానంలో తన పక్క సీట్లో నిద్రిస్తున్న బాలిక పట్ల అతను అసభ్యంగా ప్రవర్తించాడు. మొదట ఆమె చేతిని నిమిరి, ఆ తర్వాత ఆమె దుస్తుల్లో చేయి పెట్టాడు. దీంతో ఉలిక్కిపడి నిద్రలేచిన ఆ బాలిక "నా దగ్గరి నుంచి వెళ్ళిపో" అంటూ గట్టిగా అరుస్తూ ఏడ్చేసింది.వెంటనే స్పందించిన విమాన సిబ్బంది, బాలికను విచారించగా జరిగిన విషయం చెప్పింది. క్యాబిన్ మేనేజర్ రెబెక్కా రూనీ కోర్టుకు తెలిపిన వివరాల ప్రకారం ఆ బాలిక తీవ్ర భయాందోళనతో కనిపించింది. మోకాళ్లను చాతీకి అదుముకుని తనను తాను రక్షించుకునే ప్రయత్నం చేస్తోందని ఆమె వివరించారు. నిందితుడిని ప్రశ్నించగా, తన భార్య అనుకుని పొరపాటున తాకినట్లు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు.ఐల్స్‌వర్త్ క్రౌన్ కోర్టులో జరిగిన విచారణలో నిందితుడు హిందీ అనువాదకుడి సహాయం తీసుకున్నాడు. విచారణ జరుగుతున్నంత సేపు ఏడుస్తూనే ఉన్నాడు. అతని తరఫు న్యాయవాది వాదిస్తూ.. "అతను భారతదేశంలోని భిన్నమైన సంస్కృతి నుంచి వచ్చాడు. బెయిల్‌పై ఇక్కడే ఉండటం వల్ల



తన భార్యాపిల్లలను కలుసుకోలేకపోయాడు. అతడి శిక్షను నిలిపివేస్తే వెంటనే దేశం విడిచి వెళ్లిపోతాడు" అని కోర్టుకు విన్నవించారు.అయితే, ఈ వాదనలను జడ్జి సైమన్ డేవిస్ తీవ్రంగా ఖండించారు. "భార్య అనుకున్నాననే వాదన నమ్మశక్యంగా లేదు. ఇది దారుణమైన చర్య. ఇలాంటి వారి నుంచి ఈ దేశం చిన్నారులను కచ్చితంగా కాపాడుతుంది. బాధితురాలు భయంతో కేకలు వేయగానే తప్పించుకోవడానికి కథలు అల్లావు" అని వ్యాఖ్యానించారు. నిందితుడు చాలాకాలంగా తన కుటుంబానికి దూరంగా యూకేలో ఉండటాన్ని మానవతా దృక్పథంతో పరిగణనలోకి తీసుకుని శిక్షను కొంత తగ్గించినట్లు తెలిపారు. విచారణ అనంతరం ఇనామ్‌దార్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, అతనికి 21 నెలల కఠిన కారాగార శిక్షను ఖరారు చేసింది.


# టిక్‌టాక్ స్టార్‌ను బహిరంగంగా కాల్చి చంపిన జిహాదీలు

**మాలిలో టిక్‌టాక్ స్టార్ మరియమ్ సిస్సే దారుణ హత్య**

**సైన్యానికి గూఢచారిగా పనిచేస్తోందని ఆరోపించిన జిహాదీలు**

**గురువారం కిడ్నాప్ చేసి, శుక్రవారం బహిరంగంగా కాల్చివేత**

**ఉత్తర మాలిలోని టోంకా నగరంలో ఘటన**




పశ్చిమాఫ్రికా దేశమైన మాలిలో జిహాదీ ఉగ్రవాదులు దారుణానికి పాల్పడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ టిక్‌టాక్‌లో వీడియోలు పోస్ట్ చేస్తూ పాప్యులర్ అయిన ఒక యువతిని కిడ్నాప్ చేసి, బహిరంగంగా కాల్చి చంపారు. సైన్యానికి గూఢచారిగా పనిచేస్తోందన్న ఆరోపణలతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.ఉత్తర మాలిలోని టింబక్టు ప్రాంతంలోని టోంకా నగరానికి చెందిన మరియమ్ సిస్సే అనే యువతి టిక్‌టాక్‌లో స్థానిక విశేషాలపై వీడియోలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమెకు సుమారు 90 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. అయితే, గురువారం కొందరు జిహాదీలు ఆమెను అపహరించారు. మాలి సైన్యంకు తమ కదలికల గురించి ఆమె సమాచారం చేరవేస్తోందని ఆరోపించారు.ఆ మరుసటి రోజే అంటే శుక్రవారం మరియమ్‌ను ఒక మోటార్‌బైక్‌పై టోంకా నగరంలోని ఇండిపెండెన్స్ స్క్వేర్‌కు తీసుకొచ్చారు. అక్కడి జనసమూహం చూస్తుండగానే ఆమెను తుపాకీతో కాల్చి చంపారు. "వారు నా సోదరిని చంపేటప్పుడు నేను ఆ గుంపులోనే ఉన్నాను" అని ఆమె సోదరుడు ఆవేదనతో వెల్లడించారు.ఈ ఘటనను ఓ భద్రతా అధికారి ధ్రువీకరించారు. "మాలి సైన్యం కోసం జిహాదీలను వీడియో తీస్తోందని ఆరోపిస్తూ మరియమ్ సిస్సేను బహిరంగంగా హత్య చేశారు. ఇది అత్యంత అనాగరికమైన చర్య" అని ఆయన పేర్కొన్నారు. స్థానిక అధికారులు కూడా ఈ హత్యను "నీచమైన చర్య"గా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు.2012 నుంచి మాలి దేశం జిహాదీ ఉగ్రవాదంతో పోరాడుతోంది. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న సైనిక ప్రభుత్వం ఈ తిరుగుబాటును అణచివేయడంలో తీవ్రంగా శ్రమిస్తోంది. ఇటీవలే అల్-ఖైదాతో సంబంధాలున్న జేఎన్ఐఎం అనే ఉగ్రవాద సంస్థ దేశంలో ఇంధన దిగ్బంధనం విధించింది. దీనివల్ల పలు ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడటంతో పాటు పంటల కోతలు కూడా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్య దేశంలోని భద్రతా పరిస్థితులకు అద్దం పడుతోంది.

# తెలంగాణను వణికిస్తున్న చలి

**మరో 3 రోజుల పాటు గజగజే!**

**నేటి నుంచి మూడు రోజుల పాటు సాధారణం కన్నా 3 డిగ్రీల తగ్గుదల, వాతావరణ శాఖ వెల్లడి**



తెలంగాణలో ఇప్పటికే చలి గజగజలాడిస్తుండగా సోమ, మంగళ, బుధవారం ఈ తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అయితే ఉష్ణోగ్రత సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా నమోదు కానున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈ సంవత్సరం అధిక వర్షాలు కురవడంతో పాటు ప్రస్తుత ఉత్తర, ఈశాన్య ప్రాంతాల నుంచి దిగువ స్థాయి గాలులు రాష్ట్రం వైపు వీస్తుండటం చలి తీవ్రత పెరుగుదలకు దోహదం చేస్తున్నట్లు వివరించింది.రాష్ట్రంలో కొన్నిరోజులుగా రాష్ట్రంలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా తగ్గుతున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం వేకువజాము వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గాయి. హైదరాబాద్‌లోని పటాన్?చెరులో 16.8 డిగ్రీల సాధారణ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావాల్సి ఉండగా 3.6 డిగ్రీలు తగ్గి 13.2 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఇక ఆదిలాబాద్ 1.5 డిగ్రీలు తగ్గి 14.2, మెదక్ 3.5 తగ్గి 14.1, హయత్‌నగర్‌లో 1.2 డిగ్రీలు తగ్గి 15.6, హైదరాబాద్ 1.6 డిగ్రీలు తగ్గి 16.9, హనుమకొండలో 4.2 డిగ్రీలు తగ్గి 16 డిగ్రీల సెల్సియస్ రికార్డు నమోదైంది.అలాగే దీనికితోడు పగటిపూట ఉష్ణోగ్రతలు కూడా తగ్గాయి. ఆదివారం రామగుండంలో సాధారణం కన్నా 3 డిగ్రీలు తగ్గి 29 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత కనిపించింది. హైదరాబాద్‌లో 1.3 డిగ్రీలు తగ్గి 29.2, నిజామాబాద్‌లో 1.7 డిగ్రీలు తగ్గి 30.2 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

ఈ చలి కాలంలో రోజు ఉదయం సూర్యకిరణాలు శరీరంపై పడేలా చూసుకోండి. ఇలా చేస్తే శరీరానికి కావల్సిన విటమిన్-డి అందుతుంది.

కాలం ఏదైనా సరే, శరీరానికి సరిపడా నీటిని తాగాలి. దీంతో శరీరం డీ-హైడ్రేషన్ అవ్వకుండా ఉంటారు. రోగనిరోధక శక్తీ పెరుగుతుంది.

రోజుకు కనీసం 8 గంటల నిద్ర అవసరం. దీంతో మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది.

చలికాలంలో పిల్లలు, వృద్ధులు న్యూమోనియా బారిన పడతారు. దీనికి దూరంగా ఉండాలంటే చల్లని వాతావరణంలో ఎక్కువ సేపు ఉండకూడదు.

ఉదయం, రాత్రి పూట మంచు కురిసే వేళల్లో బయటకు వెళ్లకూడదు. ముఖ్యంగా చిన్నపిల్లలు అసలు బయటికి వెళ్లకుండా జాగ్రత్త పడాలి.

వృద్ధులు ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలి.

ఎక్కువ చెలితో చెవి, ముక్కు, గొంతులో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలున్నాయి.

చల్లగాలి, పొడి వాతావరణం కారణంగా చర్మం, పెదవులు పొడిపారి పగులుతాయి.

కీళ్లు, కాళ్ల నొప్పులతో బాధపడేవారికి ఈ కాలంలో ఇబ్బందులు మరింత ఎక్కువయ్యే ప్రమాదముంది.

సి-విటమిన్ ఎక్కువగా ఉండే పండ్లు తినాలి. ప్రతి ఒక్కరూ రోగ నిరోధకశక్తి పెంచుకునేందుకు ప్రయత్నించాలి. పండ్ల రసాలు ఎక్కువగా తాగాలి. మంచి నీరు తగినంతగా తీసుకోవాలి.

ఎప్పటికప్పుడు వచ్చే ఆరోగ్య సమస్యలపై తక్షణం చికిత్స తీసుకుంటే శీతాకాలం నుంచి భయటపడ్డట్టే.


ఉదయం పూట వేడి నీరు తాగాలి. సీజనల్ పండ్లను తింటే రోగాలబారిన పడకుండా జాగ్రత్త ఉండొచ్చు.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్



సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## లక్నవరం సరస్సు..



నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

## శామీర్‌పేట్ లేక్..



హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

## డిండి..



నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

## కొండపోచమ్మ



నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

## అనంతగిరి




ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది.ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

## కీసరపోదాం..



ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు..'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

## రాచకొండ కోట..



నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి.

## శ్రీరాం సాగర్..




హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు.

## శ్రీశైలం..



ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

## నల్లమల అడవులు..



నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

## సిటీ చుట్టూ థీమ్‌లు..





ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## అబ్బురపరిచే పార్కులు..



హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.





# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!

ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో%ా% అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక. ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయి.ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి.డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి.ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి.దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది.ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి.వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!



# మొబైల్ రీచార్జీలకు రెక్కలు!




మొబైల్ వినియోగదారులకు మళ్లీ షాకివ్వబోతున్నాయి టెలికాం సంస్థలు. ఇప్పుడికే మొబైల్ చార్జీలను పెంచి కస్టమర్ల జేబులకు చిల్లులు పెట్టిన సంస్థలు తాజాగా మరోసారి రీచార్జీలను పెంచడానికి సిద్ధమవుతున్నాయి. 10 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశంవచ్చే నెల చివర్లో టారిఫ్‌లు పెంచేయోచనలో సంస్థలున్యామొబైల్ వినియోగదారులకు మళ్లీ షాకివ్వబోతున్నాయి టెలికాం సంస్థలు. ఇప్పుడికే మొబైల్ చార్జీలను పెంచి కస్టమర్ల జేబులకు చిల్లులు పెట్టిన సంస్థలు తాజాగా మరోసారి రీచార్జీలను పెంచడానికి సిద్ధమవుతున్నాయి. ఏడాది క్రితం 23 శాతం వరకు చార్జీలను వడ్డించిన సంస్థలు మళ్లీ ఈ స్థాయిలోపెంచడానికిరెడీ అవుతున్నట్టు తెలుస్తున్నది.వచ్చే నెల 1 నుంచి తమ మొబైల్ రీచార్జి ప్లాన్ల ధరలను 10-12 శాతం వరకు పెంచేయోచనలోఉన్నట్టు తెలుస్తున్నది. దేశీయ టెలికాం దిగ్గజాలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలుఆదిశగాచర్యలు తీసుకుంటున్నాయి. దీంతో ప్రీ-పెయిడ్, పోస్ట్‌పెయిడ్‌ప్లాన్లుమరి ంతభారం కాబోతున్నాయి.నిర్వహణఖ ర్చులు సాకు గా చూపె డుతూ టెలికాం టారిఫ్‌లనుభారీగాపెంచిన సంస్థ లు..ఈసారి కూడా ఇదే సాకుగా చూపెడుతు, అలాగే 5జీ సేవలు అందించడానికి భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తున్నదని, దీంతో సంస్థలపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడానికి టారిఫ్‌లను పెంచకతప్పడం లేదని టెలికాం ఇండస్ట్రీ వర్గాలు సూచనప్రాయంగా చెబుతున్నారు. అన్ని సంస్థలు ఇప్పటికే 4జీ సేవలను అందిస్తుండగా, వీటిలో కొన్ని సంస్థలు 5జీ సేవలను కూడా స్టార్ట్ చేశాయి. 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి నూతన టవర్లు, అలాగే స్పెక్ట్రం కొనుగోలు చేయడానికి వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తున్నదని కంపెనీల వాదన. ఇదే సమయంలో రోజురోజుకు నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయని, దీంతో చార్జీలు పెంచాల్సి రావచ్చునని విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈసారి మాత్రం అన్ని ప్లాన్లను ధరలు పెంచకపోవచ్చుని, కేవలం ప్రారంభ, మధ్య, గరిష్ఠ స్థాయి ప్లాన్లను వడ్డించే అవకాశాలు మెండుగావున్నాయి. జూలై 2024లో టెలికాం సంస్థలు తమ టారిఫ్‌లను 11 శాతం నుంచి 23 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే.డాటా వినియోగంలో టాప్‌దేశవ్యాప్తంగా మొబైల్ డాటా వినియోగం భారీగా పుంజుకుంటున్నది. సరాసరిగా భారత్‌లో ఒక్కో వినియోగదారుడు నెలకు 27 జీబీల నుంచి 35 జీబీల వరకు డాటాను వినియోగిస్తున్నారు. డాటా వినియోగం విస్తృతమవుతుండటంతో టెలికాం సంస్థలు వీరికి నాణ్యమైన సర్వీసులు అందించడానికి భారీగా టవర్లను నెలకొల్పుతున్నాయి.చిన్న ప్లాన్లకు గుడ్‌బైఇప్పటికే పలు టెలికాం సంస్థలు చిన్న స్థాయి ప్లాన్లకు గుడ్‌బై పలికాయి. ఎంట్రీ లెవల్ ప్యాక్‌లను ఎత్తివేయడంతోపాటు డాటా ప్యాక్‌లో కోత పెట్టాయి కూడా. గడిచిన కొన్ని నెలల క్రితం జియో, ఎయిర్‌టెల్ సంస్థలు రోజుకు 1జీబీ డాటా ప్యాక్‌ను ఎత్తివేసి..ఈ స్థానంలో 1.5 జీబీ డాటా ప్లాన్‌ను రూ.299తో ప్రారంభించింది. పాత ప్లాన్ చార్జీతో పోలిస్తే 17 శాతం పెంచింది. కానీ, వొడాఫోన్ ఐడియా మాత్రం 1జీబీ డాటా ప్లాన్ రూ.299ని కొనసాగించింది. టారిఫ్‌ల పెంపుపై తక్షణమే పెంచే ఆలోచన లేదని, కానీ భవిష్యత్తులో పెంచకతప్పదని దిగ్గజ టెలికాం కంపెనీ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో 5జీ సర్వీసులు అందుబాటులోకి వచ్చేవరకు ఈ పెంపు తప్పదని, దీర్ఘకాలికంగా టెలికాం సేవలు అందించాలంటే చార్జీలు సవరించాల్సిన అవసరం ఉన్నదని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొన్నాయి

## ఒలెక్ట్రా ఆశాజనకం రాష్ట్రానికి చెందిన ఎలక్ట్రిక్ బస్సుల తయారీ




సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఖహైదరాబాద్, నవంబర్ 8: రాష్ట్రానికి చెందిన ఎలక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను నికర లాభం ఏడాది ప్రాతిపదికన 4.2 శాతం ఎగబాకి రూ.49.54 కోట్లకు చేరుకున్నట్టు ప్రకటించింది. క్రితం ఏడాది ఇది రూ.47.56 కోట్లుగా ఉన్నది. అలాగే సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.523.6 కోట్ల నుంచి 25.4 శాతం వృద్ధితో రూ.656.6 కోట్లకు చేరుకున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది. గత త్రైమాసికంలో సంస్థ 375 బస్సులను డెలివరీ చేసింది. అలాగే ప్రస్తుతం కంపెనీ చేతిలో 9,818 వాహనాల ఆర్డర్ బుకింగ్ కలిగివున్నది.

## నయా మినీ ఈవీ మాడల్ దేశీయ మార్కెట్లోకి మరో లగ్జరీ ఈవీ కారు అందుబాటులోకి వచ్చింది.



జర్మనీకి చెందిన బీఎండబ్ల్యూ అనుబంధ సంస్థయైన మినీ ఇండియా మరో మాడల్‌ను పరిచయం చేసింది. దేశీయ మార్కెట్లోకి మరో లగ్జరీ ఈవీ కారు అందుబాటులోకి వచ్చింది. జర్మనీకి చెందిన బీఎండబ్ల్యూ అనుబంధ సంస్థయైన మినీ ఇండియా మరో మాడల్‌ను పరిచయం చేసింది. మినీ కంట్రీమ్యాన్ ఎస్ఈ పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.66 లక్షలు. 313 హెచ్‌పీ శక్తి కలిగిన ఈ మాడల్‌ను డ్యూయల్ ఎలక్ట్రిక్ మోటర్స్‌తో తీర్చిదిద్దినట్టు కంపెనీ సీఈవో, ప్రెసిడెంట్ హర్దీప్ సింగ్ బ్రార్ తెలిపారు. ఈ ధర న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. రెండు రంగుల్లో లభించనున్న ఈ కారు డోర్లను స్మార్ట్‌ఫోన్‌తో తెరిచేవిధంగా డిజైన్ చేసింది.మిగతా ఫీచర్లలో భాగంగా నావిగేషన్, రిమోట్ సర్వీసెస్, రిమోట్ సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్స్, యాపిల్ కార్‌ప్లే, పార్కింగ్ అసిస్టెంట్ ప్లస్, మూడు ఎయిర్‌బ్యాగ్‌లు, క్రాష్ సెన్సార్, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. కేవలం 5.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 66.45 కిలోవాట్ల కెపాసిటీ కలిగిన బ్యాటరీ సింగిల్ చార్జింగ్‌తో 440 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. కేవలం 29 నిమిషాల్లో 10 శాతం నుంచి 80 శాతం వరకు బ్యాటరీ రీచార్జి కానున్నది. ఈ కారు బ్యాటరీపై ఎనిమిదేండ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల వ్యారెంటీని ఇస్తున్నది.

# 2026లో జియో ముకేశ్ అంబానీ ప్రకటన




48వ వార్షిక సాధారణ సమావేశంలో ముకేశ్ అంబానీ కీలక ఉపన్యాసం 2026 తొలి అర్ధభాగంలో 'జియో' పబ్లిక్ ఇష్యూకు రానున్నట్లు ఆ కంపెనీ ఛైర్మన్ ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఈ మేరకు 48వ వార్షిక సాధారణ సమావేశం లో శుక్రవారం ప్రకటించారు. రిలయన్స్ జియో 500 మిలియన్ల వినియోగదారుల మైలురాయినిదాటిందని తెలిపారు. రిలయన్స్ గత 3 సంవత్సరాలలో రూ. 5.6 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టిందని చెప్పారు. వార్షిక ఆదాయంలో %వి%125 బిలియన్లను దాటిన భారతదేశంలో మొట్టమొదటి సంస్థగా అవతరించిందని పేర్కొన్నారు."జియో ఐపీఓ దాఖలు చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయ్. ఈ విషయాన్ని ప్రకటించడం నాకు గర్వకారణం. 2026 మొదటి ఆర్ధభాగం నాటికి జియోను స్టాక్? మార్కెట్లో లిస్ట్ చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. గ్లోబల్ కాంపిటీటర్స్?కు మించిన విలువను మన జియో సృష్టించగలదని నేను మీకు హామీ ఇస్తున్నాను." ముకేశ్ అంబానీ, రిలయన్స్ ఛైర్మన్?జియో భవిష్యత్ ప్రణాళికలుఏజీఎంలో ముకేశ్ అంబానీ జియో భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించారు. "జియో భవిష్యత్ కోసం గొప్ప ఆశయాలతో కూడిన ప్రణాళికలు ఉన్నాయి. ఇవి ఐదు హామీలపై ఆధారపడి ఉన్నాయి. అవి ఏమిటంటే, 1. జియో ప్రతి భారతీయుడిని మొబైల్?, హోమ్? బ్రాడ్?బ్యాండ్?తో కనెక్ట్? చేస్తుంది. 2. జియో ప్రతి భారతీయ గృహాన్ని- జియో స్మార్ట్ హోమ్, జియో టీవీ ప్లస్?, జియో టీవీ ఓఎస్?, సీమ్?లెస్ ఆటోమేషన్? లాంటి డిజిటల్ సేవలతో శక్తిమంతం చేస్తుంది. 3. జియో ప్రతి భారతీయ వ్యాపారాన్ని డిజిటలైజ్‌చేస్తుంది. సరళమైన, సురక్షితమైన,స్కేలబుల్? ప్లాట్?ఫామ్?లతో ఇండియన్? బిజినెస్?లనుఅనుసంధానం చేస్తుంది. 4.జియో భారత్?లోఏఐ విప్లవాన్ని సృష్టిస్తుంది. మా నినాదం 'అందరికీ ప్రతిచోటా ఏఐ'5.జియోతన సొంత టెక్నాలజీతో భారత్? వెలుపల కూడాతనకార్యకలాపాల నునిర్వహిస్తుంది. అంటే ప్రపంచ వ్యాప్తంగా జియోసేవలను విస్తరిస్తుంది. జియో-ఇప్పటివరకుచేసిన ప్రయాణం కంటే, ఇక ముందు పయనించాల్సిన మార్గం మరింతప్రకాశవంతంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను" అని ముకేశ్ అంబానీ అన్నారు.జియోకు 500 మిలియన్ల కస్టమర్లు'రిలయన్స్ జియో మరో వారంలో 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. ఈ సమయంలో జియో కుటుంబం 500 మిలియన్? కస్టమర్లను దాటిందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను' అని ముకేశ్ అంబానీ అన్నారు.అంతేకాదు భారత్?లో డిజిటల్? పబ్లిక్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?కు ఆధార్, జియో వంటి ఇనీషియేటివ్?లతో జియో పునాది వేసిందని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు."భారత్?లో ఎక్కడి నుంచైనా ఉచితంగా వాయిస్? కాల్స్ చేసేందుకు జియో వీలు కల్పించింది. కోట్లాది మంది భారతీయులకు మొబైల్ ఫోన్?లో విడియోలను చూడడం అలవాటుగా మార్చింది. ఆధార్?, యూపీఐ లాంటి వాటితో సహా భారతదేశ డిజిటల్ పబ్లిక్? ఇన్?ఫ్రాస్ట్రెక్చర్?కు జియో పునాది వేసింది. భారత డిజిటల్ ఎకో సిస్టమ్?ను సృష్టించడానికి జియో వీలు కల్పిస్తుంది. 100 కంటే ఎక్కు యూనికార్న్?లకు మద్దతు ఇస్తూ భారతదేశంలో, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్? ఎకోసిస్టమ్?ను నిర్మించడంలో జియో సహాయపడింది" అని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు.

## ఘనాలో సింగరేణి పెట్టుబడులు!




రాష్ట్రానికి చెందిన ప్రముఖ బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి..అంతర్జాతీయంగా తన వ్యాపార విస్తరణను వేగవంతం చేయబోతున్నదిరాష్ట్రానికి చెందిన ప్రముఖ బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి..అంతర్జాతీయంగా తన వ్యాపార విస్తరణను వేగవంతం చేయబోతున్నది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలు దేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన సంస్థ..తాజాగా ఘనా దేశంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అక్కడ పెట్టుబడులు పెట్టేయోచనలో ఉన్నది. తమ దేశంలో పెట్టుబడులు పెట్టాలని సింగరేణి సంస్థను ఆ దేశం ఆహ్వానించింది కూడా. హైదరాబాద్ పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ ప్రతినిధుల బృందం సింగరేణి సీఎండీ ఎన్ బలరాంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రపంచంలో వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీసు, లిథియం వంటి ఉత్పత్తులకు ప్రముఖ దేశంగా పేరొందిన ఘనాలో పెట్టుబడులు పెట్టే విషయంపై వచ్చే నెల రోజుల్లో కంపెనీ అధికారుల బృందాన్ని ఆ దేశానికి పంపిస్తామని బలరామ్ చెప్పారు. సీఎండీని కలిసిన వారిలో ఘనా దేశ ప్రతినిధులు అబ్దుల్ సలాం మోర్గాన్ అగ్బోటు, అహ్మద్ ఉమర్ సాండా, మైకెల్ మహామ, మెగ్తారి హుడు, అగ్రే ఎలిషమా ఫ్రెడరిక్ ఉన్నారు.50 లక్షల ప్రమాద బీమాను వర్తింపజేయండిసింగరేణి ఒప్పంద కార్మికుల ప్రమాద బీమాను రూ. 50 లక్షలు అందించాలని బలరాం పలు బ్యాంకు అధికారులను కోరారు. ఉద్యోగుల సహజ మరణానికి రూ. 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ఇచ్చే విషయంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. శనివారం సింగరేణి భవన్‌లో పలు బ్యాంకు అధికారులతో సీఎండీ సమావేశమయ్యారు. ఆయా అంశాలపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఇకపై జీఎస్టీలో రెండే శ్లాబు రేట్లు!- ఈ సంస్కరణలతో ఎవరికి లాభం? ఏయే వస్తువుల ధరలు తగ్గుతాయ్ ?




జీఎస్టీలో 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లే ఉంటాయా? ఈ సంస్కరణలతో ఎవరికి లాభం? ఏయే వస్తువుల ధరలు తగ్గుతాయ్? అగ్రరాజ్యం అమెరికా దిగుమతి సుంకాల బాదుడు నేపథ్యంలో దేశీయంగా వస్తు, సేవల వినియోగాన్ని పెంచాలని భారత సర్కారు నిర్ణయించింది. నిత్యావసరాలపై జీఎస్టీని తగ్గిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఇందుకోసం వస్తు,సేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో సమూల సంస్కరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇకపై సింపుల్‌గా 'స్టాండర్డ్' (5 శాతం), 'మెరిట్' (18 శాతం) అనే రెండు జీఎస్టీ శ్లాబ్‌లతో సరిపెట్టాలని యోచిస్తోంది. దేశంలో విక్రయమయ్యే 7 వస్తువులపై మాత్రం 40 శాతం జీఎస్టీని విధించాలని భావిస్తోంది. 12 శాతం జీఎస్టీ శ్లాబ్‌ను తొలగిస్తారని, అందులోని 99 శాతం వస్తు,సేవలను 5 శాతం శ్లాబ్‌లోకి చేరుస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. 28 శాతం శ్లాబ్‌లోని 90 శాతం వస్తు,సేవలను 18 శాతం శ్లాబ్‌లోకి తీసుకొస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ అంశాలపై సెప్టెంబరులో జరగనున్న జీఎస్టీ మండలి సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇంతకీ జీఎస్టీ 2.0 వల్ల ఎవరికి లాభం? ఏయే వస్తు, సేవల ధరలు దిగొస్తాయి? తెలుసుకుందాం.జీఎస్టీ శ్లాబ్‌లలో జరిగే మార్పు ఇదేనా?ఈ ఏడాది అక్టోబరు 20న భారతీయులు జరుపుబోయే దీపావళి పండుగ చాలా స్పెషల్. ఎందుకంటే అప్పటికల్లా దిద్దుబాటు చేసిన సమర్ధమైన జీఎస్టీ వ్యవస్థ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. పేద, మధ్యతరగతివర్గాలునిత్యం వినియోగించే వస్తు,సేవలపై భారీ జీఎస్టీ బాదుడు లేని రీతిలో ఆ వ్యవస్థ ఉండనుంది. ఫలితంగా అరకొర ఆదాయాలు/వేతనాలు కలిగిన కోట్లాది కుటుంబాలపై ఆర్థిక వెలుగులు ప్రసరించనున్నాయి. వాళ్లు చౌక రేట్లకు నిత్యావసరాలను కొనే అవకాశం దక్కుతుంది. జీఎస్టీలో 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబ్‌లే మిగులుతాయని, మిగతా శ్లాబ్‌లను తొలగిస్తారని సంబంధిత వర్గాలు అంటున్నాయి. పొగాకు వంటి 7 వస్తువులకు మాత్రం 40 శాతం జీఎస్టీ వర్తిస్తుందని చెబుతున్నారు. ఈ లెక్కన 12 శాతం జీఎస్టీ శ్లాబ్, 28 శాతం జీఎస్టీ శ్లాబ్ అంతర్ధానం కానున్నాయి. 12 శాతం జీఎస్టీలోని చాలా వరకు వస్తువులు 5 శాతం శ్లాబ్‌లోకి, 28 శాతం జీఎస్టీలోని చాలావరకు వస్తువులు 18 శాతం శ్లాబ్‌లోకి వచ్చి చేరొచ్చని అంచనా వేస్తున్నారు.3 అంశాల ప్రాతిపదికన జీఎస్టీ సంస్కరణలుక్కేంద్ర సర్కారు చేయబోతున్న జీఎస్టీ సంస్కరణలకు 3 అంశాలు ప్రాతిపదికలుగా నిలుస్తున్నాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు, జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, జన జీవన సౌలభ్యాన్ని పెంచడం అనే అంశాల ప్రాతిపదికన జీఎస్టీ వ్యవస్థను ప్రక్షాళన చేయబోతున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యానికి ఊతమిచ్చేలా ఈ సంస్కరణలు ఉంటాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.1. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు : నిర్మాణాత్మక సంస్కరణల్లో భాగంగా ప్రస్తుత జీఎస్టీ వ్యవస్థలో ప్రాథమిక మార్పులు చేస్తారు. దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థ పనితీరును, సామర్థ్యాన్ని మెరుగుపర్చడమే వీటి లక్ష్యం. దేశంలోని వివిధ వస్తు,సేవల మార్కెట్లు ఎలా పనిచేస్తాయి? వాటిలో వ్యాపారాల నియంత్రణ ఎలా జరుగుతుంది? ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం పాత్ర ఎలా ఉంటుంది? అనే అంశాలు దీని పరిధిలోకి వస్తాయి. దీంతోపాటు పలు రంగాల్లో ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను కూడా దిద్దుబాటు చేస్తారు. వీటితో ముడిపడిన కేటగిరీలను సవ్యంగా, సక్రమంగా వర్గీకరిస్తారు. ముడి సరుకులు, సేవలపై విధించే 'ఇన్‌పుట్ ట్యాక్స్ రేటు' అనేది వస్త్రాల వంటి ఫినిష్డ్ ఉత్పత్తులపై విధించే 'ఔట్ పుట్ ట్యాక్స్ రేటు' కంటే ఎక్కువగా ఉంటే ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ ఏర్పడినట్టుగా భావిస్తారు.2. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ : దేశంలోని సామాన్య ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తు,సేవలపై పన్నులను తగ్గించనున్నారు. దీనివల్ల ఆయా వస్తు,సేవలు ఉండే కేటగిరీల జీఎస్టీ శ్లాబ్ రేట్లు తగ్గుతాయి. ఫలితంగా ఆయా వస్తు,సేవల మార్కెట్ రేట్లలో స్థిరత్వం వస్తుంది.3. జన జీవన సౌలభ్యం : జీఎస్టీ రేట్లను తగ్గించడం వల్ల దేశంలోని జన జీవన సౌలభ్యం పెరుగుతుంది. వారు తక్కువ రేట్లకే నిత్యావసరాలను పొందుతారు. ఫలితంగా దేశంలోని వస్తు, ఉత్పత్తుల వినియోగ మార్కెట్ బాగా విస్తరిస్తుంది. దీంతోపాటు దేశంలో స్టార్టప్‌ల ఏర్పాటుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేస్తారు. ప్రీ-ఫిల్డ్ రిటర్నుల దాఖలును అనుమతిస్తారు. వాటికి త్వరితగతిన రీఫండ్ అందే ఏర్పాట్లు చేస్తారు.

# మళ్లీ పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు

- రూ.1.22 లక్షలు దాటిన 10 గ్రాముల పసిడి
- భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు
- ఎంసీఎక్స్‌లో రూ.1.22 లక్షలు దాటిన 10 గ్రాముల బంగారం
- కిలో వెండి ధర రూ.1.50 లక్షల పైకి చేరిక
- అమెరికాలో వడ్డీ రేట్ల కోత అంచనాలతో పెరుగుదల
- అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలతో పసిడికి డిమాండ్



బంగారం, వెండి ధరలు ఇవాళ భారీగా పెరిగాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, వచ్చే నెలలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు బులియన్ మార్కెట్‌కు కొత్త ఊపునిచ్చాయి. దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్చేంజ్ (%వీజిశ%)లో ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధర 1.16 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,22,468కి చేరింది. అదేవిధంగా వెండి ధర 1.99 శాతం వృద్ధితో కిలోకు రూ.1,50,666 వద్ద ట్రేడ్ అయింది.అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరిన తర్వాత కొంత తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు, మళ్లీ పుంజుకున్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ పనితీరుపై పెరుగుతున్న ఆందోళనలు, వచ్చే నెలలో వడ్డీ రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు పసిడికి డిమాండ్ పెంచుతున్నాయి. మెహతా ఈక్విటీస్‌కు చెందిన కమొడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి ప్రకారం గత వారం మొత్తం ధరలలో తీవ్ర ఒడుదొడుకులు కనిపించినా, అమెరికాలో వినియోగదారుల సెంటిమెంట్ బలహీనపడటం, ప్రభుత్వ షట్‌డౌన్‌పై నెలకొన్న అనిశ్చితి కారణంగా ధరలు తిరిగి కోలుకున్నాయి.అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ రికార్డు స్థాయికి చేరడం ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలను మరింత పెంచిందని, దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు పెట్టుబడిదారులు మళుతున్నారని ఆయన వివరించారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ బలహీనపడటం కూడా బంగారం, వెండి ధరల పెరుగుదలకు కారణమైంది.ఇదిలాఉంటే.. ముడి చమురు ధరలు కూడా ఈరోజు పుంజుకున్నాయి. బ్యారెల్ డబ్ల్యూటీఐ క్రూడ్ ధర 60 డాలర్ల మార్కును దాటింది. ఒపెక్, ఐఈఏ నుంచి వెలువడనున్న నివేదికల కోసం ట్రేడర్లు ఎదురుచూస్తున్నారు. అయితే, ఒపెక్ దేశాలు ఉత్పత్తి పరిమితులను సడలించడం, అమెరికా ఉత్పత్తిని పెంచడం వంటి కారణాలతో సరఫరా మిగులుపై అంచనాలు మార్కెట్‌ను మిశ్రమంగా ఉంచుతున్నాయి.









# మహేశ్ బాబు కంటే ముందే ప్రియాంకా చోప్రా లుక్..
# ఎస్ఎస్ఎంబీ 29పై మరో క్రేజీ టాక్..!

మహేశ్ బాబు గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో రాబోతున్న గ్లోబ్ ట్రోటర్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్విరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్విరాజ్ సుకుమారన్ కుంభ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. జక్కన్న టీం రామోజీఫిలింసిటీలో ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈ నేపథ్యంలో టైటిల్ ఏమై ఉంటుంది.. మహేశ్ బాబు లుక్ ఎలా ఉండబోతుంది.. ఇంతకీ హీరో పాత్ర పేరేంటి..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు. తాజా సమాచారం ప్రకారం టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో టైటిల్‌తోపాటే మహేశ్ బాబు పోస్టర్ కూడా బయటకు రాబోతుందట.

నవంబర్ 11న ప్రియాంకా చోప్రా పోస్టర్..!

అయితే ఈ రెండింటి కంటే ముందే హీరోయిన్ ప్రియాంకా చోప్రా లుక్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని జోరుగా టాక్ నడుస్తోంది. తాజా కథనాల ప్రకారం నవంబర్ 11న ప్రియాంకా చోప్రా పోస్టర్, పాత్ర పేరు లాంచ్ చేయబోతుందట జక్కన్న టీం. ఈ క్రేజీ వార్తపై అధికారిక ప్రకటన ఏం రాకున్నా రాజమౌళి సరికొత్త స్ట్రాటజీతో ముందుకెళ్తున్నాడా..? అంటూ చర్చ నడుస్తోంది. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# జయ కృష్ణ సినిమా.. నిర్మాత, దర్శకుడు ఎవరంటే..




ఘట్టమనేని కుటుంబం నుంచి మరో నటుడు చిత్రపరిశ్రమలోకి వస్తున్నారు. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని గ్రాండ్ లాంచ్ కానున్నారు. తన బాబాయి మహేష్ బాబు ఆశీస్సులతో తొలి సినిమాకు సిద్ధం అవుతున్నాడు. ఆర్ఎక్స్ 100, మంగళవరం చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్‌తో అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. గతంలో సూపర్ స్టార్ కృష్ణతో కల్ట్ బ్లాక్‌బస్టర్ అగ్ని పర్వతం చిత్రాన్ని నిర్మించి, తరువాత రాజకుమారుడుతో ప్రిన్స్ మహేష్ బాబును తెలుగు సినిమాకు పరిచయం చేసిన అశ్విని దత్, ఇప్పుడు ఘట్టమనేని నుంచి మరో వారసుడిని వెండితెరకు పరిచయం చేస్తున్నారు. అజయ్ భూపతితో కలిసి మూడవ తరం స్టార్ జయ కృష్ణ ఘట్టమనేనితో ఒక మంచి ప్రేమకథను అశ్విని దత్ నిర్మిస్తున్నారు. జయ కృష్ణ ఇప్పటికే నటనతో పాటు ఫైట్స్, డ్యాన్స్ వంటి ఇతర నైపుణ్యాలలో శిక్షణ పొందాడు. ఈ ప్రాజెక్ట్ ఇదే నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. టైటిల్ వంటి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తెలుగు సినిమాలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఒక ప్రేమకథను ఈ మూవీలో చూపించనున్నట్లు తెలుస్తోంది. జయ కృష్ణ తండ్రి రమేశ్ బాబు అనారోగ్యం కారణంగా 2022లో కన్నుమూశారు. దీంతో ఆయన కుమారుడి కెరీర్‌ను చూడాల్సిన బాధ్యత మహేష్ బాబు మీద ఉంది.



# మార్ఫింగ్ ఫోటోలపై మండిపడ్డ అనుపమ పరమేశ్వరన్ .. నెటిజన్ల ప్రశంసల వర్షం

టీనేజ్‌లోనే హీరోయిన్‌గా సినిమాల్లో అడుగుపెట్టి తన సహజమైన అందం, అమాయకమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ మరోసారి చర్చకు కారణమైంది. 'ప్రేమమ్'తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తెలుగులో 'అ ఆ', 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'రాక్షసుడు', 'కార్తికేయ 2' వంటి హిట్ సినిమాల ద్వారా మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో ప్రముఖుల పేర్లతో ఫేక్ అకౌంట్లు సృష్టించి మోసాలు, దుష్ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ జాబితాలో అనుపమ కూడా చేరింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పేరుతో ఒక నకిలీ అకౌంట్ సృష్టించి, మార్ఫింగ్ ఫోటోలు షేర్ చేస్తూ, ఆమె స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను ట్యాగ్ చేస్తూ అసభ్యకర కంటెంట్ పోస్టు చేయడం కలకలం రేపింది. దీనిపై స్పందించిన అనుపమ, కేరళ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణలో ఆ అకౌంట్ వెనుక తమిళనాడుకు చెందిన 20 ఏళ్ల యువతి ఉన్నట్లు బయటపడింది. ఈ విషయాన్ని స్వయంగా అనుపమ ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించింది. "కొన్ని రోజుల క్రితం నా పేరుతో మార్ఫింగ్ ఫోటోలు, తప్పుడు సమాచారం షేర్ చేస్తున్న ఒక అకౌంట్ కనిపించింది. అదే వ్యక్తి అనేక ఫేక్ అకౌంట్లు సృష్టించి నా మీద ద్వేష ప్రచారం చేసింది. సైబర్ పోలీసుల దర్యాప్తులో ఆమె తమిళనాడుకు చెందిన యువతి అని తెలిసింది. ఆమె వయసును దృష్టిలో ఉంచుకుని, నేను ఆమె గుర్తింపును బయటపెట్టను. కానీ చట్టపరమైన చర్యలు మాత్రం కొనసాగుతాయి. సెలబ్రిటీలకు కూడా సాధారణ పౌరుల్లాగే హక్కులు ఉన్నాయి. ఆన్‌లైన్ వేధింపులు శిక్షార్హ నేరం," అని అనుపమ పేర్కొంది. ఆమె ఈ హ్యూమన్ గెస్టర్‌పై నెటిజన్లు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "అనుపమ చూపించిన సహనం, దయ అద్భుతం", "ఆమె నిజంగా ఒక క్లాస్ యాక్టర్ మాత్రమే కాదు, క్లాస్ హ్యూమన్ కూడా" అంటూ సోషల్ మీడియాలో అభినందనల వెల్లువ ఊరేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే, అనుపమ తాజాగా 'బైసన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతకుముందు 'పరదా', 'కిష్కింధపురి' చిత్రాల్లో నటించి నటిగా తన వైవిధ్యాన్ని నిరూపించుకుంది. పాత్రల్లో నైపుణ్యం, స్క్రీన్ ప్రెజెన్స్, స్వచ్ఛమైన వ్యక్తిత్వం అన్నీ కలగలిపిన అనుపమ, సౌత్ సినీ ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా తన స్థానం మరింత బలపరుచుకుంటోంది.




# సుధీర్ బాబు కొత్త సినిమా వసూళ్లు ఎంత?

తెలుగులో ఈ వీకెండ్ చాలా సినిమాలు రిలీజయ్యాయి. రష్మిక 'గర్ల్‌ఫ్రెండ్'తో పాటు ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో, ప్రేమిస్తున్నా చిత్రాలతో పాటు ఆర్యన్, డీయస్ ఈరే లాంటి డబ్బింగ్ చిత్రాలు థియేటర్లలోకి వచ్చాయి. వీటన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. వీటితోనే రిలీజైన సుధీర్ బాబు 'జటాధర'కు మాత్రం తొలి షో నుంచే తెలుగు రాష్ట్రాల్లో నెగిటివ్ టాక్ వచ్చింది. కానీ ఈ సినిమా కలెక్షన్స్ మాత్రం షాకింగ్ అనిపిస్తున్నాయి. ఈ వారాంతం రిలీజైన సినిమాల్లో గర్ల్ ఫ్రెండ్, ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ చిత్రాలు ఉన్నంతలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. జనాలు థియేటర్లకు వస్తున్నారు గానీ వీటికి చెప్పుకోదగ్గ వసూళ్లు రావట్లేదా అనిపిస్తుంది. ఎందుకంటే మేకర్స్ వైపు నుంచి ఎలాంటి పోస్టర్స్ బయటకు రాలేదు. మరోవైపు తెలుగు-హిందీలో రిలీజైన 'జటాధర' టీమ్ మాత్రం కలెక్షన్స్ పోస్టర్స్ రిలీజ్ చేస్తున్నారు. తొలిరోజు రూ. 1.47 కోట్ల గ్రాస్ సాధించగా.. రెండు రోజులకు కలిపి రూ.2.91 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు. పాజిటివ్ టాక్ ఏ మాత్రం రాని 'జటాధర'కు ఈ రేంజు వసూళ్లు రావడం అంటే ఓ రకంగా షాకింగ్ అని చెప్పొచ్చు. వీకెండ్ పూర్తయ్యేసరికి మరి ఏ మూవీ రేసులో ముందు ఉంటుందో చూడాలి? 'జటాధర' విషయానికొస్తే.. రుద్రారం అనే ఊరిలోని ఓ ఇంట్లో దాచిన లంకె బిందెలకు ఓ ధన పిశాచి (సోనాక్షి సిన్హా) కాపలా ఉంటుంది. ఓసారి బంధనానికి విఘాతం కలిగి ధనపిశాచి రక్తాన్ని మరుగుతుంది. దీంతో ఊరంతా ఖాళీ అయిపోతుంది.. మరోవైపు శివ(సుధీర్ బాబు) అనే ఘోస్ట్ హంటర్.. సైంటిఫిక్‌గా దెయ్యాలు లేవని నిరూపిస్తూ ఉంటాడు. శివకు తరుచుగా ఓ బాబుని అతడి తల్లి చంపుతున్నట్లు పీడకల వస్తూ ఉంటుంది. ఈ పీడకలకు, ధనపిశాచికి, శివకు మధ్య సంబంధమేంటి? అనేది మిగతా స్టోరీ.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332